క్లుప్తంగా

పశువ్యాధులపై అప్రమత్తం



పశువులకు టీకాలు వేస్తున్న ఏడీ ఆనందరావు

ఆమదాలవలస: పశువ్యాధులపై పాడిరైతులు అప్రమత్తంగా ఉండాలని పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ ఆర్.ఆనందరావు సూచించారు. ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధి కుద్దిరాం గ్రామంలో బుధవారం పశువులకు సంక్రమించే లంపీ స్కిన్ వ్యాధి రాకుండా ముందస్తు వ్యాధి నిరోధక టీకాలు వేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. పాడి పరిశ్రమ లాభసాటిగా ఉండాలంటే పశువులకు ఈ టీకాలను వేయించాలన్నారు. ఇప్పటివరకు మున్సిపాలిటీలోని 12 వార్డుల పరిధిలో సుమారు 1,358 పశువులకు టీకాలు వేశామన్నారు. పశుసంవర్ధక శాఖ సిబ్బంది, పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు.

కొల్లివలస రేషన్ డీలర్‌పై 6-ఏ కేసు నమోదు



రేషన్ డిపోలో తనిఖీలు నిర్వహిస్తున్న రెవెన్యూ సిబ్బంది

బూర్జ: మండలంలోని కొల్లివలస రేషన్ డిపో డీలర్ పొట్నూరు వెంకటేష్‌పై 6-ఏ కేసు నమోదు చేసినట్లు మండల పౌరసరఫరాల శాఖ డీటీ డి.అమరనాథ్ తెలియజేశారు. స్థానిక లబ్ధిదారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం రేషన్ డిపోను తనిఖీ చేశామన్నారు. రేషన్ డిపోలో ఉన్న బియ్యం నిల్వలో 12 క్వింటాళ్లు తేడా ఉండటంతో 6-ఏ కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు. డిపోను సీజ్ చేశామన్నారు. గత 6 నెలలుగా రేషన్ సరుకులు తీసుకున్న లబ్ధిదారులకు సక్రమంగా రేషన్ అందకపోవడంతో గతంలో కూడా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, గ్రామాధికారులు పాల్గొన్నారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి



విద్యార్థులతో మాట్లాడుతున్న డిప్యూటీ ఈఓ పగడాలమ్మ

కొత్తూరు: వెనుకబడిన విద్యార్థుల విద్యాస్థాయి పెంచేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని టెక్కలి డిప్యూటీ ఈఓ గార పగడాలమ్మ అన్నారు. మండలండలంలోని కడుము జెడ్పీ ఉన్నత పాఠశాలను బుధవారం సందర్శించారు. ఉపాధ్యాయుల లెసన్ ప్లాన్, విద్యార్థుల వర్క్, నోట్ బుక్‌లను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు.


ఆధ్యాత్మిక బోధనలతో మానసిక ప్రశాంతత



ధ్రువపత్రాలు అందజేస్తున్న దృశ్యం

ఎల్.ఎన్.పేట: ఆధ్యాత్మిక బోధనలు వినటం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని భగవాన్ సత్యసాయి సేవా సంస్థల జోనల్ కన్వీనర్ ఎం.జనార్దనరావు అన్నారు. మండలంలోని శ్యామలాపురం గ్రామంలో భజన మండలి మాజీ కన్వీనర్ మునగవలస రవీంద్రబాబుతో కలిసి బుధవారం ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించారు. సత్యసాయి సేవా మార్గాన్ని అవలంబించాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా సత్యసాయి వ్యాసరచన పోటీల్లో విజేతలకు ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. భజన మండలి కన్వీనర్ ఎ.నారాయణరావు, దుర్గారావు, ఎ.సుదీక్ష, ఎల్.శైలజ, పావని, మిర్తిపాటి అప్పారావు, కాగితాపల్లి భాస్కరావు, మాసాభక్తుల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

హిరమండలం: సీజనల్ వ్యాధులపై అవగాహన అవసరమని హిరమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సి.హెచ్.సాయి గీత అన్నారు. బుధవారం పెద్దకోరాడలో వైద్య శిబిరం నిర్వహించారు. వర్షా కాలంలో ఇళ్ల పరిసరాల్లో మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. సచివాలయం-2 పరిధిలో ఆశ కార్యకర్తలతో ఇంటింటా ఫీవర్ సర్వే చేయించడం జరుగుతుందన్నారు. యాంటీ లార్వా స్ప్రేయింగ్ చేయించామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన



సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

నరసన్నపేట: ఇచ్చిన మాట ప్రకారం అర్హులందరికీ సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. నరసన్నపేటలోని బజారు వీధి, మఠం వీధి, జోగిపేటలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యేతోపాటు వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా పథకాలు గతంలో ఏ ప్రభుత్వాలూ అమలు చేయలేదన్నారు. సీఎం జగన్‌ను రానున్న ఎన్నికల్లోనూ ఆదరించాలని కోరారు. రేషన్ సరుకులు సక్రమంగా అందడ లేదని ఎమ్మెల్యే దృష్టికి స్థానిక మహిళలు తీసుకువచ్చారు. పక్కా ఇళ్లు, స్థలాల కోసం దరఖాస్తులు చేసినా మంజూరు కాలేదన్నారు. బజారు వీధిని అన్ని విధాలా అభివృద్ధి చేయాలని, వర్షం నీరు చేరకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. చేపల మార్కెట్‌ను అభివృద్ధి చేయాలని కోరారు. పంచాయతీ కల్యాణ మండపం మీదుగా చేపల మార్కెట్‌కు వెళ్లేందుకు మార్గం కావాలని విన్నవించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తహసీల్దార్ ఎ.సింహాచలంతో మాట్లాడి.. రేషన్ సరుకులు సకాలంలో ఇవ్వాలని, ఎటువంటి కోతలు లేకుండా సరఫరా చేయాలని ఆదేశించారు. పంచాయతీ కల్యాణ మండపం మీదుగా చేపల మార్కెట్‌కు నడిచి వెళ్లేందుకు మార్గం కల్పించాలని, కల్యాణ మండం అద్దెకు తీసుకున్న కాంట్రాక్టర్‌కు సూచించారు. బజారు వీధిని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే దంపతులను స్థానిక ఎంపీటీసీ వైశ్యరాజు కేశవరాజు, పార్టీ నాయకులు సత్యానందరాజు, గనగళ్ల శ్రీను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ చింతు అన్నపూర్ణ, నరసన్నపేట సర్పంచ్ బూరల్లి శంకర్, పార్టీ నాయకులు చింతు రామారావు, గుప్త, రాజాపు అప్పన్న, పాగోటి రాజారావు, చీపురు కృష్ణ, పి.సాయి ప్రసాద్, నేతింటి రాజేశ్వరరావు, దండి జయప్రకాశ్, నేతింటి సింహాచలం, ఆర్.శ్రీధర్(బుజ్జి), కనపల శేఖర్, బొబ్బాది ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు కొత్తవీధిలో

నరసన్నపేట పంచాయతీ పరిధి కొత్తవీధి, నాయుడు వీధి, భవానీపురంలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీపీ ఆరంగి మురళి, సర్పంచ్ బూరల్లి శంకర్ బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు హాజరుకావాలన్నారు.

నరసన్నపేట అభివృద్ధికి పెద్దపీట

- ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, వైఎస్సార్‌సీపీ నాయకులు

నరసన్నపేట: నియోజకవర్గ కేంద్రం నరసన్నపేటను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ హామీ ఇచ్చారు. బజారు వీధిలో రూ.36 లక్షలతో నిర్మించిన డ్రైనేజీని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బజారు వీధి వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నరసన్నపేటలో ఇంటింటికీ కుళాయి పనులు చురుగ్గా జరుగుతున్నాయన్నారు. రోడ్లు అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ కాలంలో భూగర్భ డ్రైనేజీ పేరున నిర్మాణాలు చేపట్టడం వల్ల డ్రైనేజీ వ్యవస్థ అంతా అస్తవ్యస్తంగా మారిందన్నారు. భూగర్భ కాలువలు మూసుకుపోయాయన్నారు. దీంతో వర్షం పడితే ఎక్కడికక్కడ నీరు నిల్వ అయి రోడ్లపైకి వస్తుందన్నారు. ఈ సమస్యలను కొన్నిచోట్ల పరిష్కరించామని, మిగిలిన చోట్ల కూడా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే కూరగాయలు బజారును అభివృద్ధి చేస్తామన్నారు. పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు నిర్వహించాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీఈసీ సభ్యురాలు పద్మప్రియ, ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ చింతు అన్నపూర్ణ, సర్పంచ్ బూరల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో 'ఉపాధి' వివరాలు



మాట్లాడుతున్న ఎంపీడీఓ చంద్రకుమారి

మెళియాపుట్టి: ఐటీడీఏ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్‌ల ద్వారా చేసిన పలు పనుల స్థితిగతులు తెలుసుకోవడానికి ప్రభుత్వం బార్గో మొబైల్ అప్లికేషన్‌ను తీసుకువచ్చిందని ఎంపీడీఓ పడాల చంద్రకుమారి అన్నారు. ఉపాధి కార్యాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఉపాధి సిబ్బందితో బుధవారం సమీక్షించారు. 2018 నుంచి ప్రస్తుతం చేసిన పనులను బార్గో యాప్ ద్వారా పరిశీలన చేసి, ప్రస్తుత పరిస్థితిని అప్లోడ్‌చేయాలన్నారు. మండలంలో 156 పనులు పరిశీలన చేయాల్సి ఉండగా.. ప్రస్తుతం 60 మాత్రమే చేశారన్నారు. పని ప్రదేశాల పేర్లు తెలియకపోతే ఉపాధి సిబ్బంది సహకారాన్ని తీసుకుని ఇంజినీరింగ్ అసిస్టెంట్లు అప్లోడ్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. అత్యవసర పనులు చేసే సమయంలో గ్రూప్‌ల ద్వారా పెట్టిన మెసేజ్‌లకు సచివాలయ సిబ్బంది స్పందించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్‌లోడ్ ప్రక్రియను మండల స్థాయి అధికారులు పర్యవేక్షిస్తారన్నారు. పీఆర్ ఏఈ ఆనంద్, ఏపీఓ రవి, ఈసీ ఆదినారాయణ రెడ్డి, పలువురు ఏఈలు, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

బీఎల్‌ఏల పాత్ర కీలకం

- ఓటర్ల జాబితా సవరణలో భాగస్వామ్యం కావాలి
- నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

నరసన్నపేట: నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీకి చెందిన బీఎల్‌ఏలు అందరూ ఓటర్ల జాబితా సవరణలో భాగస్వామ్యం కావాలని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ముఖ్య నాయకులతో బీఎల్‌ఏలకు అప్పగించిన బాధ్యతలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నుంచి వచ్చిన ఓటర్ల జాబితాలను బీఎల్‌ఏలకు అందించాలని సూచించారు. జాబితాలో ఒకే పేరుతో ఉన్న ఓట్లర్ల వివరాలు గుర్తించడం జరిగిందని, ఇటువంటి వారిని బీఎల్‌ఓల దృష్టికి తీసుకువెళ్లి పేర్లు సరిచేయాలని సూచించారు. అలాగే మరణించిన వారి పేర్లు తొలగిస్తూ కొత్త ఓటర్లను కూడా చేర్పించుకొనే అవకాశం ఉందన్నారు. బీఎల్‌ఏలు బాధ్యతగా ఉండి పోలింగ్ కేంద్రాల వారీగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎంపీపీలు, జెడ్పీటీసీలు ఓటర్ల జాబితాపై దృష్టి పెట్టి బీఎల్‌ఏలకు తగిన సూచనలు చేయాలన్నారు. ప్రస్తుతం వార్డు స్థానాలకు జరుగుతున్న ఎన్నికలపై కూడా నాయకులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళి, జలుమూరు ఎంపీపీ వాన గోపి, పోలాకి మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు ముద్దాడ బైరాగి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నీలమణిదుర్గ ఆలయంలో శ్రావణ పూజలు

పాతపట్నం: పాతపట్నంలోని నీలమణిదుర్గ ఆలయంలో శ్రావణం మాసం సందర్భంగా నాలుగు శుక్రవారాల్లో మహిళలతో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ టి.వాసుదేవరావు బుధవారం తెలిపారు. ఈ నెల 18, 25వ తేదీల్లోనూ సెప్టెంబర్ 1, 8వ తేదీల్లో అమ్మవారికి పసుపు, కుంకుమ పూజలతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. పూజల్లో మహిళా భక్తులు పాల్గొనాలని కోరారు.

వైద్యుల గైర్హాజరుపై అసహనం



వైద్య సేవలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ హరిహరరావు

పొందూరు: స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో ఎంపీడీఓ (కోఆర్డినేటర్ అధికారి) సీపాన హరిహరరావు విజిటింగ్ చేసిన సమయంలో ఏడుగురుకు గాను ఇద్దరు వైద్యులు మాత్రమే ఉండటంతో అసహనం వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం 11 గంటల సమయంలో ఆస్పత్రి తనిఖీకి వెళ్లి అరగంట సమయంపాటు ఉన్నప్పటికీ మిగిలిన వైద్యులు హాజరుకాలేదన్నారు. విజిటింగ్ సమయంలో వైద్యులు అనిల్‌కుమార్, శ్రీనివాసరావు మాత్రమే ఉన్నారని, మిగిలిన వారి వివరాలను అడిగితే తెలియదని చెప్పారన్నారు. డీసీహెచ్ఎస్‌కు ఫోన్ చేసి అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని వివరించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానన్నారు.

గౌతు లచ్చన్నకు ఘన నివాళి



లచ్చన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న మన్మథరావు, తదితరులు

ఎల్.ఎన్.పేట: సర్దార్ గౌతు లచ్చన్న జయంతిని మండలంలోని పెద్దకోట గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాగాన మన్మథరావు అధ్యక్షతన గ్రామస్తులు నిర్వహించారు. గ్రామంలోని లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేశారు. లచ్చన్న సేవలను కొనియాడారు. కేంద్ర శ్రీశైన సంఘం జనరల్ కార్యదర్శి బైరెడ్డి శ్రీనివాసరావు, పి.గణపతి పాల్గొన్నారు.

ఓటర్ల సర్వే వేగవంతం చేయండి

- జెడ్పీ సీఈఓ వెంకట్రామన్



మాట్లాడుతున్న జెడ్పీసీఈఓ వెంకట్రామన్

పాతపట్నం: ఓటర్ల జాబితా ఇంటింటా సర్వేను వేగవంతం చేయాలని, ఓటర్ల నమోదు, సవరణలు, తీసివేతలకు సంబంధించిన అంశాల్లో బీఎల్‌ఓలకు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని జెడ్పీ సీఈఓ, పాతపట్నం నియోజకవర్గ ఆర్వో రావాడ వెంకట్రామన్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో అవగాహన సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 60 శాతం మాత్రమే సర్వే అయిందన్నారు. పాతపట్నంలో 48 శాతం, మెళియాపుట్టిలో 70, కొత్తూరులో 80, ఎల్.ఎన్.పేటలో 75, హిరమండలంలో 75 శాతం నమోదైందన్నారు. ప్రతీ బీఎల్‌ఓ తాను సేకరించిన దరఖాస్తుల వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు చూపించి, వారి సంతకాలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తహసీల్దార్‌లు రవిచంద్ర, సరోజిని, అప్పలరాజు, మురళీధరరావు, చక్రవర్తి, ఎలక్షన్ డీటీ శైలజ తదితరులు పాల్గొన్నారు.

భూ సర్వేతో సమస్యల పరిష్కారం



ఆమదాలవలస రూరల్: వంజంగిలో భూసర్వేను ప్రారంభించిన జెడ్పీటీసీ గోవిందరావు



సారవకోట: చిన్నగుజ్జువాడలో డ్రోన్ సర్వే ప్రారంభిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ

ఆమదాలవలస రూరల్: భూ సమస్యలు ఉన్న గ్రామాల్లో రైతులకు జగనన్న భూసంరక్షణ సర్వే ఎంతగానో ఉపయోగపడుతుందని జెడ్పీటీసీ బెండి గోవిందరావు అన్నారు. మండలంలో వంజంగి గ్రామ రెవెన్యూలో బుధవారం భూసర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎంతోకాలం నుంచి సమస్యగా ఉన్న భూములను సైతం ఈ సర్వేలో పరిష్కారం లభిస్తుందన్నారు. సర్వే నిర్వహిస్తున్న గ్రామాల్లో రైతులు విధిగా తమ హక్కు పత్రాలను తీసుకువచ్చి సర్వేకు సహకరించాలని కోరారు. సచివాలయ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నగుజ్జువాడలో..

సారవకోట: మండలంలోని చిన్నగుజ్జువాడలో జగనన్న భూ సర్వే కార్యక్రమాన్ని సర్పంచ్ కొండాల బాబూరావు, ఎంపీటీసీ ఎడ్ల అసిరయ్య బుధవారం ప్రారంభించారు. గ్రామంలో తొలుత డ్రోన్ సర్వే చేపట్టి దాని ద్వారా భూముల ఇమేజ్‌లు తీయనున్నట్లు సంబంధిత సర్వే సిబ్బంది తెలిపారు.

చట్టాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న స్ఫూర్తి టీం మెంబర్ శ్రవంతి

పొందూరు: విద్యార్థులు చదువుతోపాటు చట్టాలు, సమాజంపై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా పోలీస్ విభాగం స్ఫూర్తి టీమ్ సభ్యులు కె.రామరావు, జి.శ్రవంతి, బి.సంతోషికుమారి తెలిపారు. జిల్లా ఎస్పీ జీఆర్ రాధిక ఆదేశాల మేరకు స్థానిక ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులకు చట్టాలు, మత్తుపదార్థాలు, సైబర్ క్రైమ్ వంటి అంశాలపై బుధవారం అవగాహన కల్పించారు. 18 ఏళ్ల లోపు బాల, బాలికలపై శారీరకంగా, మానసికంగా దాడి చేస్తే కేసు నమోదు అవుతుందన్నారు. సమాజంలో ఎటువంటి ఇబ్బందులు వచ్చినా, బంధువుల నుంచి ఊహించని సంఘటనలు చోటుచేసుకున్నా, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులతో సమస్యలు ఎదురైనా కచ్చితంగా తల్లిదండ్రులకు చెప్పాలని సూచించారు. బాల, బాలికల మరణానికి కారణమైన వారికి ఉరిశిక్ష తప్పదన్నారు. ఈవ్‌టీజింగ్‌కు పాల్పడినవారికి కనిష్ఠంగా 3 నుంచి 14 ఏళ్ల వరకు అత్యంత కఠినమైన శిక్షలు ఉంటాయన్నారు. దిశ, పోక్సో చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థి దశలో ఎటువంటి ఆకర్షణలకు లోనుకావద్దని సూచించారు. తల్లిదండ్రులకు మించిన శ్రేయోభిలాషులు ప్రపంచంలో ఉండరని, ప్రతీ ఒక్క విద్యార్థి ఈ విషయాన్ని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి టీమ్ సభ్యులు వి.హరిప్రసాద్, కె.వెంకటరమణ, డి.వసంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ కృషి ఫలితమే వంశధార ప్రాజెక్టు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పాతపట్నం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కృషి వల్లే వంశధార ప్రాజెక్టుకు 2005లో మొదటిసారిగా రూ.వెయ్యి కోట్ల నిధులు మంజూరు చేశారని వైఎస్సార్‌సీపీ నాయకులు, మెళియాపుట్టి జెడ్పీటీసీ గూడ ఎండయ్య, ఏఎంసీ చైర్మన్ కె.అర్జునుడు, కొత్తూరు పీఏసీఎస్ అధ్యక్షుడు సూర్యనారాయణ, వైస్ ఎంపీపీ ప్రదీప్ అన్నారు. పాతపట్నంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. వంశధార ప్రాజెక్టుకు 2008లో వైఎస్సార్ మళ్లీ రూ.700 కోట్లు కేటాయించారన్నారు. వైఎస్సార్ మరణానంతరం అధికారంలోకి వచ్చిన మాజీ సీఎంలు కిరణ్‌కుమార్‌రెడ్డి, చంద్రబాబు వంశధార ప్రాజెక్టు కోసం ఎటువంటి కృషి చేయలేదన్నారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే వంశధార నిర్వాసితులకు అనేక హామీలు ఇచ్చి ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. 2018లో పోలీసులతో వంశధార నిర్వాసితులతో గ్రామాలను ఖాళీ చేయించారన్నారు. 2019లో అధికారంలోకి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వంశధార ప్రాజెక్టు అభివృద్ధికి వేల కోట్ల నిధులు కేటాయించిందన్నారు. హిరమండలం నుంచి ఉద్దానానికి తాగునీటిని అందించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. పాతపట్నం నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే రెడ్డి శాంతి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. సచివాలయ మండల కన్వీనర్ సూర్యం, విష్ణుమూర్తి, ఎం.తాతయ్య, జయమునిరావు, పంకజ్ దాస్, అప్పన్న, నేతాజీ, వరదరాజులు, శ్రీధర్, నియోజకవర్గంలోని పలువురి నాయకులు పాల్గొన్నారు.


సేవలే గుర్తింపునిస్తాయి

జలుమూరు: ఉద్యోగికి సేవలే మంచి గుర్తింపు తెస్తాయని ఎంపీపీ వాన గోపి అన్నారు. ఉత్తమ తహసీల్దార్‌గా అవార్డు అందుకున్న బి.సత్యంను బుధవారం సన్మానించారు. అలాగే సీతంపేట, మెరకముడిదాం బదిలీపై వెళ్లిన సీఆర్పీలు నిరంజన్, స్వప్నను మండల విద్యాశాఖ అధికారులు బి.మాధవరావు, ప్రసాదారావు సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా పంచాయతీరాజ్ అధ్యక్షుడు దామ మన్మథరావు, వ్యవసాయ మండలి అధ్యక్షుడు బుక్కా లక్ష్మణరావు, సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్, సీఆర్పీలు వైకుంఠరావు, రవికుమార్, ఢిల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్ఎంకు సత్కారం

సరుబుజ్జిలి: విధి నిర్వహణలో బాధ్యతగా పనిచేసేవారికి సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని రావివలస, పాలవలస సర్పంచ్‌లు వండాన కృష్ణ, గజ్జన మోహనరావు అన్నారు. పాలవలస సచివాలయం పరిధిలో ఏఎన్ఎంగా పనిచేసి బదిలీపై వెళ్లిన చిన్నమ్మను బుధవారం సత్కరించారు. ఆస్కార్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ బొంగు సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్: పాతశ్రీకాకుళంలోని ధర్మశాస్తా దేవాలయంలో అయ్యప్పస్వామి ఆలయంలో స్వామివారికి బుధవారం సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. పంచామృతాలతో అభిషేకాలు, సహస్ర నామార్చనల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ధర్మకర్త ఎల్.నందికేశ్వరరావు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు పౌష్టికాహారం అందించాలి



పాతపట్నం: చాకిపల్లిలో మాట్లాడుతున్న సీడీపీఓ విమల రాణి



సారవకోట: ఐసీడీఎస్ కార్యాలయంలో మాట్లాడుతున్న సీడీపీఓ కామాక్షి

పాతపట్నం: అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని పాతపట్నం సీడీపీఓ విమలా రాణి అన్నారు. మండలంలోని చాకిపల్లి గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో ఏ.ఎస్.కవిటి, ఎస్.ఎస్.మనుగు అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో సీబీ ఈవెంట్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆటపాటలతో విద్యా బోధన నేర్పిస్తున్నారన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్న ప్రసనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్టర్ సూపర్‌వైజర్ అనూరాధ, సర్పంచ్ రామమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు సుజాత, రమాదేవి, భారతి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సారవకోట: ప్రభుత్వం ఆగస్టు నుంచి గర్భిణులు, బాలింతలకు టీహెచ్‌ఆర్ అందించాలని సూచించిందని, ప్రతీ ఒక్క కేంద్రంలో లబ్ధిదారులకు టీహెచ్‌ఆర్ పంపిణీ చేయాలని సారవకోట ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి హెచ్.కె.కామాక్షి సూచించారు. స్థానిక ప్రాజెక్టు కార్యాలయ ఆవరణలో సారవకోట, జలుమూరు మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలతో బుధవారం సమావేశం నిర్వహించారు. టీహెచ్‌ఆర్ పంపిణీకి బ్యాగులు అందించారని, వాటిలో లబ్ధిదారులకు సరుకులు వేసి అందజేయాలన్నారు. దీని కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక యాప్‌లో లబ్ధిదారుల వివరాలు నమోదు చేయాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు సాయంత్రం నాలుగు గంటల వరకు పనిచేయాలని, పూర్వ ప్రాథమిక విద్యార్థులకు ఆటపాటలతో బోధించాలన్నారు. సూపర్‌వైజర్లు డి.సుజాత, సీతారత్నం, పద్మావతి, సునీత, సుమలత తదితరులు పాల్గొన్నారు.